BALAGAM TV

నిజమే మా బలం.. ప్రజలే మా బలగం

BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com

హైదరాబాద్ మంగళవారం 03 డిసెంబర్ 2024 | www.balagamtv.com | పేజీలు 4


# ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

**బలగం టీవీ, హైదరాబాద్**

ఓ ప్రయివేటు కళాశాల హాస్టల్‌లో సీనియర్ ఇంటర్ విద్యార్థిని సూసైడ్ చేసుకున్న ఘటన మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా కడెం గ్రామానికి చెందిన రఘురామ్ రెడ్డి కూతురు ప్రజ్ఞారెడ్డి ప్రగతి నగర్‌లోని ఓ రెసిడెన్షియల్ కళాశాలలో సీనియర్ ఇంటర్ ఎంపీసీ చదువుతోంది. సోమవారం ఉదయం 9:30 సమయంలో హాస్టల్‌లోని తన గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. అయితే కళాశాల యాజమాన్యం విద్యార్థిని మృతి చెందిన విషయాన్ని దాచిపెట్టి గుట్టుచప్పుడు కాకుండా గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. అయితే సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. విద్యార్థిని మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ కళాశాలకు ఇంటర్ బోర్డు అనుమతి లేనట్టు తెలిసింది. ఇటీవల ప్రయివేటు కళాశాలలో వరుసగా జరుగుతున్న ఈ ఆత్మహత్యల ఘటనలు పట్ల విద్యార్థులను ఆందోళన గురిచేస్తున్నది.

# మృతదేహాలను భద్రపరచండి

- ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌పై పోలీసులకు హైకోర్టు కీలక ఆదేశాలు




**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌కు సంబంధించి పోలీసులకు హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచాలని ఆదేశించింది. ఆదివారం జరిగిన మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై సోమవారం విచారణ జరగ్గా పోలీసులు బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని పౌరహక్కుల సంఘం తరపు న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. భోజనంలో మత్తు పదార్థాలు కలిపి మావోయిస్టులను కస్టడీలోకి తీసుకున్నారని, ఆ తర్వాత చిత్రహింసలకు గురి చేసి కాల్చి చంపారని న్యాయస్థానానికి వివరించారు. మావోయిస్టుల మృతదేహాలపై తీవ్ర గాయాలున్నాయని, కనీసం కుటుంబ సభ్యులకు చూపించకుండా పోస్టుమార్టంకు తరలించారన్నారు. ఎన్‌హెచ్ఆర్‌సీ నిబంధనలకు విరుద్ధంగా పోలీసులు వ్యవహరించారని కోర్టుకు విన్నవించారు. అడవిలో పోలీసుల భద్రత దృష్ట్యా మావోల మృతదేహాలను వెంటనే ములుగు ఆస్పత్రికి తరలించారని ప్రభుత్వ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. కాకతీయ మెడికల్ కళాశాలకు చెందిన వైద్య నిపుణుల ఆధ్వర్యంలో పోస్టు మార్టం నిర్వహించారని చెప్పారు.

ఈ ప్రక్రియ మొత్తాన్ని వీడియో తీసినట్లు వివరించారు. ఇరువర్గాల వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం మంగళ వారం వరకూ మృతదేహాలను భద్రపరచాలని పోలీసులను ఆదేశించింది. మృతదేహాలను బంధువులు, కుటుంబ సభ్యులకు చూపించాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ములుగు జిల్లా ఏటూరునాగారం చల్పాక అటవీ ప్రాంతంలో ఆదివారం తెల్ల వారుజామున భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందా రు. కాగా, ఈ ఎన్‌కౌంటర్‌పై పౌర హక్కుల కమిటీ స్పందిస్తూ ఓ బహిరంగ లేఖ విడుదల చేసింది. ఎన్‌కౌంటర్‌పై పలు అనుమానాలున్నాయని, మృతి చెందిన మావోయిస్టులకు అన్నంలో విష ప్రయోగం జరిగినట్లు స్థానిక ప్రజల ద్వారా తెలుస్తుందని లేఖలో వెల్లడించింది. మృతదేహాలకు నిపు ణులైన వైద్యుల పర్యవేక్షణలో శవ పరీక్ష నిర్వహించాలని, ఎన్‌కౌంటర్‌పై తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని డిమాండ్ చేసింది.

ప్రజాస్వామ్య పునరుద్ధరణ పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సంవత్సరం కాలంలో 16 మందిని ఎన్‌కౌంటర్ల పేరుతో హతమార్చిందని హక్కుల సంఘం ఆరోపించింది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కేంద్ర హోం మంత్రిని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో పోలీస్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కోరడం ఆపరేషన్ కగార్‌ను రాష్ట్రంలో అమలుపరిచే విధంగా ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు అర్థమవుతుందని హక్కుల కమిటీ లేఖలో వెల్లడించింది. దీనిపై హైకోర్టును ఆశ్రయించగా న్యాయస్థానం విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.




# వైద్య ఆరోగ్య శాఖపై స్పెషల్ ఫోకస్

- గడిచిన పదేళ్లలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఆరోగ్య ఉత్సవాలను ప్రారంభించిన సీఎం



**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యత ముఖ్యంగా విద్య, వైద్యం అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఎన్టీఆర్ మార్గ్, హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ఆరోగ్య ఉత్సవాల్లో ముఖ్యమంత్రి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క , వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు.

రాష్ట్రంలో 16 నర్సింగ్ కాలేజీలు, 28 ప్రభుత్వ పారా మెడికల్ కాలేజీలను వేదిక నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణలో 32 ట్రాన్స్‌జెండర్ (మైత్రి ట్రాన్స్ క్లినిక్స్) క్లినిక్కులను ఈ వేదిక నుంచి ప్రారంభించారు.కొత్తగా నియమితులైన 422 సివిల్ అసిస్టెంట్ సర్జన్స్, 24 మంది ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్స్‌కు నియామక పత్రాలు అందించారు. అంతకుముందు 200 పైచిలుకు అంబులెన్స్‌లకు జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే చాలా మందికి ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. 6,500 మందిని కొత్తగా వైద్యారోగ్య శాఖలో నియమించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఏడాదిలో వైద్యారోగ్య శాఖలో 14 వేల మంది నియామకం ఒక చరిత్ర అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 8 వైద్య కళాశాలు ఇచ్చి ఎలాంటి వసతులు కల్పించలేదని మండిపడ్డారు. తెలంగాణ యువత ఉద్యోగాల కోసమే పోరాటం చేసిందని గుర్తు చేశారు. స్వరాష్ట్రం వచ్చాక ఉద్యోగాలు వస్తాయని యువత ఎంతో ఆశపడితే, బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఉద్యోగ నియామకాలు చేపట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియామక పరీక్షలు నిర్వహించిన పేపర్ లీక్‌లను అరికట్టలేకపోయారని దుయ్యబట్టారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఉద్యోగాలు ఊడితేనే యువతకు ఉద్యోగాలు వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు.

గడిచిన పదేళ్లలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని, గత వైఫల్యాలను సరిదిద్దుకుంటూ ప్రజా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచెప్పారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలో చేసిన పనులను గమనిస్తే భవిష్యత్తులో ఎలాంటి ఆలోచనలతో ముందుకు వెళతామో అర్థమవుతుందని అన్నారు.తెలంగాణ చరిత్ర, సంస్కృతిని ప్రపంచానికి చాటేలా 7, 8, 9 తేదీల్లో తెలంగాణ అవతరణ ఉత్సవాలు, మొదటి సంవత్సర విజయోత్సవాలను నిర్వహిస్తున్నామని వివరించారు. నెక్లెస్ రోడ్డులో ఆ మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించే తెలంగాణ కార్నివాల్‌లో అందరూ పాల్గొని ఆస్వాదించాలని ముఖ్యమంత్రి గారు పిలుపునిచ్చారు.

ఈ తెలంగాణ సమాజమే మా కుటుంబం అని భావించి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోపే 50 వేలకు పైగా ఉద్యోగ నియామకాలు పూర్తి చేయడంపై విడమరిచి చెప్పారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను పొలిటికల్ రిహాబిలిటేషన్ సెంటర్‌గా మార్చదల్చుకోలేదు. అదొక ఉన్నతమైన సంస్థ. అందుకే పూర్తిగా ప్రక్షాళన చేశామని తెలిపారు.

ముఖ్యమంత్రి సహాయ నిధికింద ఏడాదిలో పేదల వైద్యానికి రికార్డు స్థాయిలో 835 కోట్ల రూపాయలు అందించాం. గత ప్రభుత్వం 450 కోట్ల రూపాయలకు మించి ఖర్చు చేయలేదు. అధికారం చేపట్టిన ఏడాదిలోపే వైద్య ఆరోగ్య శాఖలో 14 వేలకు పైచిలుకు నియామకాలు పూర్తి చేయడమే కాకుండా ఆరోగ్య తెలంగాణగా మార్చడానికి సంబంధిత శాఖ మంత్రి గారు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని అభినందించారు.

"అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాము. కాంగ్రెస్ ప్రభుత్వం నోటిఫికేషన్ ఇస్తే పరీక్షలు షెడ్యూల్ ప్రకారం జరుగుతాయని యువతకు నమ్మకం కలుగుతోంది. పరీక్షలు వాయిదా వేస్తూ పోతే యువత విలువైన యుక్త వయసు వృథా అవుతుంది. మన భవిష్యత్తు 21 నుంచి 35 ఏళ్లలోపు చేసే పనులే నిర్ణయిస్తాయి. ఉద్యోగ నియామక పరీక్షలు వాయిదా వేస్తే యువత కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరుగుతూ తల్లిదండ్రులకు భారంగా మారుతారు. పరీక్షలు వాయిదా వేస్తే యువత ఆత్మహత్యలు చేసుకునే అవకాశం ఎక్కువగా ఉంది. పరీక్షలు నిర్వహిస్తే ఉత్తీర్ణత సాధించిన వారు ఉద్యోగాలు చేస్తారు, ఉద్యోగాలు రానివారు మరో పనో, వ్యాపారమో చేసుకుంటారు." అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

: త్వరలోనే గ్రూప్1 ఉద్యోగాల నియామకపత్రాలు ఇవ్వనున్నట్లు సీఎం తెలిపారు. 563 గ్రూప్–1 అధికారులను తెలంగాణ నిర్మాణంలో భాగస్వామ్యం చేయబోతున్నాం అని ప్రకటించారు. చిన్న ఆరోపణ లేకుండా టీజీపీఎస్సీ పని చేస్తోందని, ఉద్యోగాలు సక్రమంగా నిర్వహించాలనే ఉద్దేశంతో సీనియర్ ఐఏఎస్ బుర్రా వెంకటేశంను ఛైర్మన్‌గా నియమించినట్లు పేర్కొన్నారు. ఐఏఎస్‌గా మూడేళ్ల సర్వీసు ఉన్నా ఒప్పించి ఆయనను నియమించినట్లు సీఎం తెలిపారు. గతంలో ఆర్ఎంపీ డాక్టర్‌ను, తహసీల్దార్‌లను టీజీపీఎస్‌సీ సభ్యులుగా నియమించి రాజకీయ పునరావాస కేంద్రంగా పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను మార్చారని సీఎం మండిపడ్డారు.

# మహిళా కానిస్టేబుల్ దారుణ హత్య

## కారుతో ఢీకొట్టి తమ్ముడే చంపేశాడని ఆరోపణలు

- మృతురాలు హయత్‌నగర్ పీఎస్‌లో కానిస్టేబుల్
- స్వగ్రామం నుంచి విధులకు వెళ్తుండగా ఘటన
- నవంబరు 10నే యాదగిరిగుట్టలో వివాహం




**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో మహిళా కానిస్టేబుల్ నాగమణి హత్యకు గురయ్యారు. రాయపోలు నుంచి ఎండ్లగూడ వెళ్లే రహదారిపై ఈ ఘటన జరిగింది. హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో నాగమణి విధులు నిర్వహిస్తున్నారు. గతంలో ఆమెకు వివాహం జరగ్గా, 10 నెలల క్రితం భర్తతో విడాకులయ్యాయి. అనంతరం నెల రోజుల క్రితం మరో వ్యక్తిని కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నారు. ఇది నచ్చని ఆమె సోదరుడు పకడ్బందీగా ప్లాన్ చేసి, డ్యూటీకి వెళ్తుండగా కార్‌తో ఢీ కొట్టి, వేట కొడవలితో నరికి హత్య చేశాడని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు.

'8 సంవత్సరాలుగా నేను నాగమణి ప్రేమించుకుంటున్నాం. మా ప్రేమ విషయం తెలిసి ఇంట్లో వాళ్లు నాగమణిని పట్టించుకోవడం మానేశారు. 2021లో ఆమెకు కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చింది. అంతకుముందు 4 సంవత్సరాలు తను హాస్టల్‌లోనే ఉంది. ఆ సమయంలో నేనే ఆమెకు కావాల్సిన అవసరాలు తీర్చి చదివించాను. కానిస్టేబుల్ జాబ్ వచ్చాక తల్లిదండ్రులు ఆమెకు దగ్గరయ్యారు. నవంబర్ 10వ తేదీన యాదగిరిగుట్టలో మేం పెళ్లి చేసుకున్నాం. పెళ్లి చేసుకున్న వెంటనే మాకు ప్రాణహాని ఉందని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం. మేం పెళ్లి చేసుకున్నప్పటి నుంచి మమ్మల్ని చంపుతామని నాగమణి కుటుంబసభ్యులు బెదిరిస్తూ వచ్చారు. ఈరోజు అనుకున్నట్టే నా భార్యను వాళ్ల తమ్ముడు చంపేశాడు. రాయపోల్ నుంచి హయత్?నగర్ బయలుదేరే ముందు నాకు ఫోన్ చేసింది. మా తమ్ముడు నన్ను చంపేస్తున్నాడు అంటూ ఫోన్ కట్ చేసింది. వెంటనే మా అన్నయ్యకు విషయం చెప్పాను. ఆయన వెళ్లేలోపే రక్తపు మడుగులో నాగమణి కొట్టుకుంటుంది.' అని నాగమణి భర్త శ్రీకాంత్ వివరించారు.

కారు నంబర్ ప్లేటు, హత్యకు ఉపయోగించిన కత్తిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని దవాఖానకు తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. కులాంతర వివాహం చేసుకోవడంతో ఆమెది పరువు హత్యగా అనుమానిస్తున్నారు. కుటుంబ సభ్యులే హత్యకు పాల్పడి ఉంటారని భావిస్తున్నారు. ఆమె సోదరుడు పరమేశ్ ఆచూకీ కోసం గాలిస్తున్నారు



హిందుస్థాన్ కోకా-కోలా బెవరేజెస్ కంపెనీ సిద్ధిపేట జిల్లా బండతిమ్మాపూర్‌లోని ఫుడ్ ప్రాసెసింగ్ పార్క్‌లో కొత్తగా నిర్మించిన గ్రీన్ ఫీల్డ్ ప్లాంట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పారంభించారు. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కొండా సురేఖ , పొన్నం ప్రభాకర్‌తో కలిసి ప్లాంట్‌కు ప్రారంభోత్సవం చేశారు. తర్వాత ప్లాంట్ ప్రొడక్షన్ విభాగాన్ని సందర్శించి బటన్ నొక్కి ఉత్పత్తిని ప్రారంభించడంతో పాటు ప్లాంట్‌లో కోకా-కోలా ఉత్పత్తి విధానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి గారు, హెచ్‌సీసీబీ సీఈవో జాన్ పావ్లో రోడ్రిగేతో పాటు పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు. బలగం టీవీ, హైదరాబాద్

# సీఎం రేవంత్ డబుల్ స్టాండర్డ్స్

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు
- తెలంగాణ భవన్ వేదికగా వీడియో ప్రదర్శన




**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

మాటలు మార్చటంలో రేవంత్ రెడ్డి పీహెచ్‌డీ చేశారని.. రెండు కాదు.. మూడో మాట కూడా మార్చగల నేర్పరి బీఆర్ఎస్ సీనియర్ నేత , ఎమ్మెల్యే హరీశ్ రావు. అన్నారు ఆయన డబుల్ స్టాండర్డ్స్ అనన్నారు. రాక్షసులు అన్న నోటితోనే.. దేవత అని పొగడగల సామర్థ్యం ఆయన సొంతమని విమర్శించారు.తెలంగాణ భవన్‌లో ఆయన నేడు 'నాడు నేడు' పేరుతో ఎన్నికల ప్రచారంలో సీఎం ఇచ్చిన హామీలను స్క్రీన్‌లో ప్రదర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ,

"రెండు నాల్కల వైఖరికి నిలువెత్తు నిదర్శనం ఎవరంటే నిస్సందేహంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డబుల్ ఎడ్జ్‌డ్ నైఫ్ తో జాగ్రత్తగ ఉండొచ్చు. కానీ డబుల్ టంగ్డ్ లీడర్ ప్రజల్ని ముంచిపడేస్తడు. డబుల్ స్టాండర్డ్ష్ అంటే.. ఒక విషయంపై నిన్నొక రకంగా, నేడొక రకంగా, రేపొక రకంగా మాట్లాడటం. ఈ విద్యలో రేవంత్ రెడ్డి ఆరితేరినోడు. దీంట్లో ఆయన పీహెచ్‌డీ చేసిండు. ఒకే విషయంపై నిన్న ఒక స్టాండ్ ప్రకటించి, తెల్లారే సరికి దానికి పూర్తి విరుద్ధమైన స్టాండర్డ్ ప్రకటించగల నేర్పరి రేవంత్ . ఎహే ఆ రెండు ఎవడన్నడయ్యా.. మనల్నే ఉల్టా దబాయించి ముచ్చటగా మూడో స్టాండ్ చెప్పగల సమర్థుడు రేవంత్ ఒక్కడేవాటం తీరు మాట మాట మార్చటం, పూటకో పార్టీ మార్చడం ఈ రెండూ రేవంత్ కు వెన్నతో పెట్టిన విద్యలు. ఒక పార్టీలో ఉంటూ మరో పార్టీ అగ్ర నాయకులను రాక్షసులు అనగలడు. మల్లా తిట్టిన పార్టీల్నే చేరి కాదు కాదు దేవతలు అనగలడు. ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ఘనత వహించిన ముఖ్యమంత్రి గారి డబుల్ స్టాండర్డ్స్ కు సంబంధించిన కొన్ని ఉదాహరణలు శాంపిల్ గా చూద్దాం. (వీడియో చూపించారు) మచ్చుకు ఎనుముల గారి ఆణిముత్యాలు కొన్ని ఇవి. మోసం చేయడం మాకలవాటు, మోసపోవడం ప్రజలకు అలవాటు" అని నిస్సంకోచంగా చెప్పిండు". ఇది మాత్రం డబుల్ స్టాండర్డ్స్ లేకుండా చెప్పినట్టే చేస్తున్నాడు రేవంత్ నిజస్వరూపాన్ని అద్దంలో చూపెట్టినట్టు చూపెడదామనే నేను ఈరోజు ఈ ప్రయత్నం చేసిన మీ ద్వారా ప్రజలకు రేవంత్ నిజరూపం తెలియాలనేది నా లక్ష్యం చైతన్యవంతులైన ప్రజలు ఇకనైనా ఇటువంటి రెండు నాల్కల నాయకులను నమ్మి మోసపోవద్దని, మోసపోతే ఎంతో గోస పడుతరని చెప్పాలనేది నా ఆరాటం ప్రజాస్వామ్యం, రైతు బంధు, కేసీఆర్ కిట్లు ఇలా ఎన్నో మోసపోయారు ప్రజలు.తెలంగాణ ప్రజలకు ఈ ఏడాది కాలంలో అనుభవం లోకి వచ్చింది మోసం, దగా రేవంత్ వంటి వాళ్ళను నమ్మితే ఏమయితది అన్నవస్త్రాలకు పోతే ఉన్న వస్త్రాలు ఊడి పోతాయన్నది ఏడాది పాలనలో నిరూపితమైంది నేను చూపినవి ఏడాది పాలనకు, ఎడతెగని వంచనకు నిలువెత్తు నిదర్శనాలు. ఒవంత్ మాట తప్పి ఆత్మ వంచన చేసుకున్నాడు.

# గృహజ్యోతితో పేదల ఇళ్లలో వెలుగులు

- ఒక్క హైదరాబాద్‌లోనే 10.52 లక్షల మందికి లబ్ధి
- ఎక్స్‌లో పోస్ట్ చేసిన రేవంత్

**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**



పేదల ఇంట విద్యుత్ వెలుగులు పంచాలన్న ప్రజా ప్రభుత్వ ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకం సత్ఫలితాలను ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గృహజ్యోతి పథకం కింద కేవలం హైదరాబాద్ లోనే 10.52 లక్షల కుటుంబాలు లబ్ది పొందుతున్నాయని సీఎం చెప్పారు. ఈ పరిణామం హర్షణీయం అని పేర్కొన్నారు. సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ గా ఇందిరమ్మ పాలన నిలుస్తోందని సీఎం వివరించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కాగా, పేదలపై కరెంట్ బిల్లు భారం తప్పించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం 'గృహజ్యోతి' పథకాన్ని అమలు చేస్తున్నది. . ఈ పథకం కింద నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ ను వినియోగించే కుటుంబాలకు ప్రభుత్వం ఉచితంగా కరెంట్ అందిస్తోంది. దీంతో ఆయా కుటుంబాలకు కరెంట్ బిల్లు చెల్లించే అవసరం తప్పింది. ఆమేరకు కుటుంబాలపై భారం తగ్గింది.

# కూరగాయాల వ్యాపారులపైకి దూసుకెళ్ళిన లారీ

- నలుగురు దుర్మరణం




**బలగం టీవీ, హైదరాబాద్ బ్యూరో**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఆలూర్ స్టేజ్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదస్త్ర చోట చేసుకుంది అదుపు తప్పిన లారీ కూరగాయల అమ్మేవాళ్లపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఒకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందారు. పలువురికి తీవ్ర గాయాల య్యాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల మండలం ఆలూరు గేటు వద్ద హైదరాబాద్–బీజాపూర్ రహదారిపై పలువురు కూరగాయల వ్యాపారం సాగిస్తుంటారు. సోమవారం సాయంత్రం కూడా వీరి వ్యాపారం కొనసాగుతుండగా హైదరాబాద్ నుంచి వస్తున్న సిమెంట్ లారీ అతి వేగంగా వచ్చి ఆలూరు గేటు వద్ద అదుపు తప్పి కూరగాయలు అమ్ముతున్న వారిపైకి దూసుకెళ్లింది. వ్యాపారులపై నుం చి వెళ్లిన లారీ అంతే వేగంగా చెట్టును ఢీకొట్టడంతో చెట్టు కూలి పోయింది. ఈ ఘటనలో ఆలూరు గ్రామానికి చెందిన నక్కలపల్లి రాములు(45), విద్యార్థి దమరగిద్ద కృష్ణ(25), ఇంద్రారెడ్డినగర్‌కు చెందిన సుజాత(38) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన ఒకరిని ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందారు. వివరాలు తెలియాల్సి ఉంది. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. లారీ డ్రైవర్ క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. ఈ ఘటనలో హైదరాబాద్–బీజాపూర్ రహదారిపై బీభత్స వాతావరణం నెలకొంది. విషయం తెలుసుకున్న చేవెళ్ల ఆర్డీఓ చంద్రకళ, రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్, చేవెళ్ల ఏసీపీ కిషన్, సీఐ భూపాల్, శ్రీధర్, 10 మంది ఎస్ఐలు, 10 మంది ఏఎస్ఐలు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. భారీ బందోబస్తు నిర్వహించారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు..



- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

బలగం టీవీ , రాజన్న సిరిసిల్ల

ప్రజావాణికి వచ్చే అర్జీల పరిష్కారంలో జాప్యం చేయవద్దని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు . జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా శాఖలకు వస్తున్న అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ఇక్కడ ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలి

- మహిళలు మౌనం వీడి ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయండి
- ఎస్పీ అఖిల్ మహాజన్

బలగం టీవీ , రాజన్న సిరిసిల్ల :

రాజన్న సిరిసిల్ల జిల్లాలో గుర్తించిన హాట్స్పాట్ వద్ద నిఘా ఉంచడం జరుగుతుందిఅని,మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని,ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని ఎస్పీ అఖిల్ మహాజన్ సోమవారం ఓ ప్రకటన లో తెలిపారు. జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందం విద్యాసంస్థలల్లో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్ ,ఇవిటీజింగ్, పోక్సో,షీ టీమ్స్,యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాల మరియు నూతన చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సర కాలంలో మహిళలను, విద్యార్థినులను, వేధిస్తున్న వారిని అదుపులోకి



తీసుకొని కేసులు నమోదు చేసి ఆకతాయిలకు తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి మహిళలకు,బాలికలకు భద్రత, భరోసా కల్పించడం జరుగుతుందనిఅన్నారు . నూతన చట్టాలలో నేరస్తులకు కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుందిఅని అన్నారు.మహిళలు బాలికల రక్షణ గురించి జిల్లాలో ఏర్పాటు చేసిన షీటీమ్స్ ఏదైనా ఫోన్ వస్తే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని ఆకతాయిలను అదులోకి తీసుకొని బాలబాలికల, విద్యార్థిని,విద్యార్థులకు రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.

విద్యాసంస్థలల్లోఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు,పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 కు పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.జిల్లాలో పాఠశాల,కలశాల వద్ద ఆకతాయిలు బైక్ లపై ట్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ విద్యార్థినులకు ఇబ్బందులు గురి చేస్తున్నారని వచ్చిన పిర్యాదుల మేరకు సిరిసిల్ల , వేములవాడ పట్టణాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 30 మంది ఆకతయాలను అదుపులోకి తీసుకొని వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు.

# బ్లాక్ మెయిల్ రాజకీయాలు మానుకొని ప్రజాక్షేత్రంలో దృష్టి పెట్టండి

- బీఆర్ఎస్ నాయకులు మాట్ల మధు

బలగం టీవీ , తంగళ్లపల్లి

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ నాయకులు సర్పంచ్ ల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు మాట్ల మధు మాట్లాడుతూ సిరిసిల్లలోని గత నెల 29న దీక్ష దివాస్ ఏర్పాటు చేసుకొని ఉద్యమకారులను తెలంగాణ అమరవీరులను స్మృతించుకుంటూ ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడంతో కాంగ్రెస్ నాయకులు ఓర్వలేకే కుట్రపూరిత చర్యలు చేపడుతున్నారని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా సహకరించిన బిఆర్ఎస్ నాయకులు బోల్లి రామ్మోహన్ ని అక్రమ కేసుతో అరెస్టు చేయడం సరికాదన్నారు. తెలంగాణ ఉద్యమం నుండి వచ్చిన వాళ్లకి కేసులు కొత్తేమీ కాదని ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తున్న విలేకరి బాలుని తిట్టడం సరికాదన్నారు. కాంగ్రెస్ నాయకులు బ్లాక్



మెయిల్ రాజకీయాలు మానుకోని ప్రజా సమస్యల పైన, గురుకుల విద్యార్థులపై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రభుత్వం వచ్చినప్పటి నుండి రైతుబంధు రైతు బీమా, పెన్షన్లు లేకపోవడం గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు విటి పైన దృష్టి సాధించలన్నారు .సిరిసిల్ల 30 ఏళ్లుగా వెనుకబడిన ప్రాంతాన్ని కేటీఆర్ అభివృద్ధి చేశాడని దీనిలో సగమైన కేకే మహేందర్ రెడ్డి చేసి చూపించాలన్నారు. నాడు కేకే మహేందర్ రెడ్డి టూరిస్ట్ ల సిరిసిల్ల ప్రాంతంలో పర్యటించారన్నారు. ఇకనైనా ప్రజాక్షేత్రంలో పర్యటిస్తూ సిరిసిల్లాను అభివృద్ధి చేయాలని బ్లాక్ మేయిల్ రాజకీయాలు మానుకోవాలని హెద్దెవా చేశారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలకు టేబుల్ ఫ్యాన్ వితరణ చేసిన డాక్టర్ కౌడగాని వెంకటేష్

బలగం టీవీ , బోయినిపల్లి



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం రత్నంపేట పాఠశాలకు టేబుల్ ఫ్యాన్ కావాలని స్కూల్ హెడ్ మాస్టర్ సంపత్ కోరగానే పాఠశాలకు టేబుల్ ఫ్యాన్ వితరణ చేసిన కౌడగాని వెంకటేష్. ఈ సందర్భంగా కౌడగాని వెంకటేష్ మాట్లాడుతూ: పాఠశాల అభివృద్ధికి అవసరమైన ఏర్పాట్లు చేస్తామని, అలాగే 26 ఉన్న విద్యార్థుల సంఖ్యను వచ్చే సంవత్సరం 100కు పైగా విద్యార్తులను పెంచుతామని హామీ ఇచ్చారు. ఇప్పటికే పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద టాయిలెట్ల నిర్మాణం, పిల్లలకు వంట గది, త్రాగు నీరు, ఎలక్ట్రికల్ వర్క్స్,నూతన షెడ్ ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. అలాగే భవిష్యత్తులో ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం గ్రామానికి తీసుకు వచ్చి, గ్రామానికి కావాల్సిన నూతన గ్రామ పంచాయతీ ఆఫీసు, మహిళ భవనం, కమ్యూనిటీ హాల్, క్రీడ ప్రాంగణం %డ% ఓపెన్ జిమ్ ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



# కలెక్టర్ సార్...టీచర్లను కేటాయించండి..

- ప్రజావాణిలో కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన విద్యార్థులు..

బలగం టీవీ , సిరిసిల్ల

కలెక్టర్ సార్.. మా పాఠశాలలో ఇద్దరు టీచర్లే ఉన్నరు. మరో ఇద్దరు టీచర్లను కేటాయించండి అని ప్రజావాణిలో సందీప్ కుమార్ ఝా కి గంభీరావుపేట మండలం కోళ్లమద్ది విద్యార్థులు వినతి పత్రం సమర్పించారు.గంభీరావుపేట మండలం కొళ్లమద్ది గ్రామం లోని ప్రాథమిక పాఠశాలలో 92మంది విద్యార్థులు ఉన్నారు. 92 మంది విద్యార్థులకు కేవలం ఇద్దరూ టీచర్లు మాత్రమే ఉన్నారు అని, పాఠశాల నిర్వహణ కోసం ప్రధాన ఉపాధ్యాయుడు, మరో ఒక టీచర్ పిల్లలను చూడటం జరుగుతుంది. గత 10 సంవత్సరాలుగా తల్లి తండ్రులు సొంత డబ్బు వేసి ఇద్దరు ప్రయివేట్ టీచర్లను పెట్టి విద్యార్థులకు చదువు చెప్పిస్తున్నారు.గత నెలలో పాఠశాలకు ఒక టీచర్ పోస్ట్ మంజూరు చేసిన,ఆ టీచర్ ఇంత వరకు రాలేదు. డీఈవో కి ఎన్నిసార్లు తల్లితండ్రులు పిర్యాదు చేసిన పట్టించుకోకపోవడతో చివరిగా విద్యార్థులే కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కి ప్రజావాణి లో పిర్యాదు చేశారు. వారం లోగా సమస్య పరిష్కారం కాకపోతే వచ్చే ప్రజావాణి కి విద్యార్థులు మరియు తల్లితండ్రులు పెద్ద ఎత్తున వచ్చే, కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని తల్లితండ్రులు తెలిపారు.

## దరఖాస్తుల ఆహ్వానం

బలగం టీవీ , బోయినిపల్లి

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయంలో సాంఘిక శాస్త్రం సి.ఆర్.టి అతిథి ఉపాధ్యాయులుగా పనిచేయుటకు మహిళ అభ్యర్థులు పనిచేయుటకు దరఖాస్తు చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ మంద లింగవ్వ తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరంకు మాత్రమే ఉంటుందని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు మూడు రోజులలోగా దరఖాస్తు చేసుకోవాలని కేజీబీవీలో సమర్పించాలని కోరినారు.



# బాల్య మిత్రులకు ఆత్మీయ సన్మానం

బలగం టీవీ , ఎల్లారెడ్డిపేట

బాల్యమిత్రులకు 1991-1992 పదవ తరగతి పూర్వ విద్యార్థులు అపూర్వం ఫౌండేషన్ ఆధ్వర్యంలోఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఆదివారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సాయి మణికంఠ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో తోటి బాల్యమిత్రులు రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా విద్యా కమిటీ చైర్మన బచ్చు అశోక్, నిత్యాన్న సత్రం కోఆప్షన్ సభ్యులు, జిల్లా కార్యదర్శి తోట వేణుగోపాల్, ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యదర్శి చకిలం మధు, నూతనంగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని అలాగే గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు కోనేటి సాయిలు తదితరుల ను ఫౌండేషన్ అధ్యక్షులు శనిగరపు బాలరాజు ఆధ్వర్యంలో బాల్యమిత్రులు శాలువాలతో సత్కరించి ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీలకతీతంగా బాల్యమిత్రులు పదవులు పొందడం హర్షించదగ్గ విషయమని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సన్మాన గ్రహీతులు మాట్లాడుతూ బాల్య మిత్రుల ఆధ్వర్యం లో సన్మానం జరుపుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బాల్యమిత్రులు పందిర్ల పరశురాములు గౌడ్, ఎలగందుల నరసింహులు, నూకల శ్రీనివాస్ యాదవ్, కొర్రి రమేష్, చింతకింది శ్రీనివాస్, బుస్సా రాజేశ్వర్, అయిత దేవరాజు, పాలోజి శ్రీనివాస్, గోరిటం శ్రీనివాస్, అవధూత మారుతి, వీరమ్మ గారి రాజు తదితరులు ఉన్నారు.

## లాభాల్లో ముగిసిన మార్కెట్లు

బలగం టీవీ , ముంబై

దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమైన మార్కెట్లు... మధ్యాహ్నం తర్వాత మళ్లీ పుంజుకున్నాయి. ఇన్ఫోసిస్, రిలయన్స్ వంటి కంపెనీల షేర్లు మార్కెట్లను ముందుండి నడిపించాయి. సెన్సెక్స్ మరోసారి 80 వేల మార్కును అధిగమించింది.ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 445 పాయింట్లు లాభపడి 80,248కి ఎగబాకింది. నిఫ్టీ 144 పాయింట్లు పెరిగి 24,276 వద్ద స్థిరపడింది.

బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్: అల్ట్రాటెక్ సిమెంట్ (3.93%), జేఎస్ డబ్ల్యూ స్టీల్ (2.47%), అదానీ పోర్ట్స్ (2.18%), టెక్ మహీంద్రా (1.81%), టైటాన్ (1.73%).

టాప్ లూజర్స్: ఎన్టీపీసీ (-1.55%), కొటక్ బ్యాంక్ (-0.70%), హిందుస్థాన్ యూనిలీవర్ (-0.69%), ఇండస్ ఇండ్ బ్యాంక్ (-0.60%), పవర్ గ్రిడ్ కార్పొరేషన్ (-0.49%).

# అస్సలు తగ్గేదే లే!



- అల్లు అర్జున్
- హైదరాబాదులో పుష్ప-2 ప్రీ రిలీజ్ ఈవెంట్

**బలగం టీవీ , హైదరాబాద్**

"పుష్ప... పుష్పరాజ్... నీయవ్వ తగ్గేదే లే! పుష్ప-1 అప్పుడు చెప్పాను... తగ్గేదే లే అని చెప్పాను. అప్పటికింకా పుష్ప-2 కథ కూడా వినలేదు, ఏమీ వినలేదు... కానీ ఒక్క మాట మాత్రం చెబుతూనే ఉన్నా... అస్సలు తగ్గేదే లే" అని ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అన్నారు. హైదరాబాదులో పుష్ప-2 ప్రీ రిలీజ్ ఈవెంట్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "నేను ఇవాళ చాలామందికి థాంక్యూ చెప్పాలి. థాంక్యూకు మించి నేను చెప్పాల్సిందేమీ లేదు. నా అభిమానులను నా ఆర్మీ అని చెప్పుకుంటాను... నా అభిమానులంటే నాకు పిచ్చి. మా నిర్మాతలు రవిశంకర్, నవీన్ గారికి థాంక్స్. వీళ్లు కాకుండా ఇంకే ప్రొడ్యూసర్లు అయినా ఈ సినిమా అయ్యేది కాదు. మమ్మల్ని నమ్మి ఈ సినిమా మీద కోట్లు గుమ్మరించినందుకు రవి గారికి, నవీన్ గారికి థాంక్యూ సో మచ్! పుష్ప-1, పుష్ప-2 కలిపితే ఐదేళ్ల శ్రమ. అందుకు చెర్రీ గారికి కృతజ్ఞతలు చెప్పుకోవాలి. నేను అన్నిటికంటే ఎక్కువ విలువ దేనికిస్తానంటే... ఎవరు మనికి మాగ్జిమమ్ హ్యూమన్ ఎనర్జీ ఇచ్చారనేదానికి వాల్యూ ఇస్తాను. మా కెమెరామన్ కూబా గురించి చెప్పాలి... కూబా నువ్వు మా దిల్ రుబా. నువ్వు మమ్మల్నే కాదు, మీ దేశం పోలెండ్ కూడా గర్వపడేలా చేశావు. కూబా పనితనం ఎలా ఉంటుందో రేపు పుష్ప-2లో చూస్తారు. దేవి శ్రీ ప్రసాద్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఫహాద్ ఫాజిల్ ఈ సినిమాలో అద్భుతంగా నటించాడు.కేరళలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఉన్న మలయాళీలందరూ గర్వించేలా నటించాడు. రావు రమేశ్, సునీల్ ప్రభావవంతంగా నటించారు. శ్రీలీల గురించి చెప్పాలంటే... ఆమెకు బ్రైట్ ఫ్యూచర్ ఉంది. శ్రీలీల ఎంతో క్యూట్. ఇక, గత ఐదేళ్లుగా శ్రీవల్లి (రష్మిక) తప్ప నాకు మరో అమ్మాయి తెలియదు. రష్మిక థాంక్యూ సో మచ్. సుకుమార్ గురించి ఎంత చెప్పినా తక్కువైపోతుంది. ఆయన నా కోసమే ఈ సినిమాలు చేశానని చెప్పారు... ఇప్పుడు నేను చెబుతున్నాను... పుష్ప-1 కానీ, పుష్ప-2 కానీ... ఈ సినిమాల క్రెడిట్ అంతా సుకుమార్ కే దక్కుతుంది. ఇంత మంచి దర్శకుడు మన తెలుగులో ఉన్నారా అనే ఫీలింగ్ అందరిలో కలిగిస్తారు. ఈ సినిమా కోసం మేం కష్టపడ్డామంటే అది చాలా చిన్నమాట... ఈ సినిమా కోసం మా జీవితాలను ఇచ్చేశాం. సుకుమార్ అంటున్నారు... ఈ సినిమాలు బన్నీ కోసమే చేశాను అంటున్నారు. అసలు... సుకుమార్ లేకపోతే నేను లేను... ఆర్య సినిమా లేకపోతే నేను లేను. ఈ సినిమాను 80 దేశాల్లో 12 వేల స్క్రీన్లపై విడుదల చేస్తున్నాం. ఇది మాకు పండుగ లాంటిది. ఎప్పుడూ లేనంతగా 12 వేల స్క్రీన్లలో పుష్ప-2 వస్తోంది. చివరగా మై డియర్ ఫ్యాన్స్... ఐ లవ్ మై ఫ్యాన్స్... ఈ సినిమా హిట్టయితే మీకు అంకితం చేద్దామనుకుంటున్నా... నా కష్టాన్ని మాత్రం మీకు అంకితం ఇచ్చేస్తున్నా.

సుకుమార్ మాట్లాడుతూ ఒక చిన్న ఎక్స్ ప్రెషన్ కోసం కూడా అల్లు అర్జున్ ఎంతో శ్రమిస్తాడు. ం పుష్ప-3 కోసం ఆయనను ఇబ్బంది పెట్టలేను. ఈ చిత్ర నిర్మాతల ఎదుగుదలను చూడడం సంతోషంగా అనిపిస్తుంది. దేవి శ్రీ ప్రసాద్ క్లైమాక్స్ కు ఇచ్చిన బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ అద్భుతం. సినిమాను ఎక్కడికో తీసుకెళ్లావ్. రష్మిక మాట్లాడుతూ మేం పుష్ప-2 ప్రమోషన్స్ కోసం దేశమంతా ఎక్కడెక్కడో తిరిగాం. కానీ మా టీమ్ గురించి ఎక్కడా పెద్దగా మాట్లాడలేదు. ఇవాళ్టి ఈవెంట్లో అందరి గురించి మాట్లాడతాను. పుష్ప-1 ను మించి పుష్ప-2లో పెర్ఫార్మెన్స్ ఇవ్వాలనుకున్నాను. ఈ చిత్రంలో నా నటనకు క్రెడిట్ అంతా సుకుమార్, బన్నీలకే దక్కుతుంది.

## పుష్ప-2 టిక్కెట్ ధరలపై హైకోర్టులో పిటిషన్


**బలగం టీవీ , హైదరాబాద్**

సినీ నటుడు అల్లు అర్జున్ పుష్ప-2 సినిమా టిక్కెట్ రేట్లను పెంచుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం అనుమతించడం తెలిసిందే. ఈ సినిమా టిక్కెట్ రేట్లను భారీగా పెంచడంపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది.ఇది మంగళవారం విచారణకు రానుంది.

తెలంగాణలో ప్రీమియర్ షో టిక్కెట్ ధరపై రూ.800 వరకు పెంచుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. డిసెంబర్ 5 నుంచి 8వ తేదీ మధ్య రూ.200, ఆ తర్వాత కూడా పెంచుకోవడానికి అవకాశమిచ్చింది. దీంతో హైకోర్టులో పిటిషన్ దాఖలైంది.

## వాయుగుండంగా ఫెంగల్

**బలగం టీవీ , హైదరాబాద్**



నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన ఫెంగల్ తుఫాన్ పుదుచ్చేరి వద్ద బలహీనపడి వాయుగుండంగా మారిందని వాతావరణశాఖ ప్రకటించింది. మంగళవారం అరేబియన్ సముద్రంలో ప్రవేశించే అవకాశం ఉన్నట్టు పేర్కొంది. దీని ప్రభావంతో ఈనెల 8వతేదీ వరకు తేలికపాటి నుం చి మోస్తరు వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపా రు. తుఫాను ప్రభావంతో రాష్ట్రంలో చలితీవ్రత తగ్గింది. రాత్రిపూట కనిష్ఠ ఉష్ణోగ్రతలు పెరిగిపోయాయి. ఉద యం వేళల్లో పొగమంచు కమ్ముకుంది.

# ప్రజాపాలన కళా యాత్ర

- ఆరు గ్యారంటీ ల పై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల యాత్ర



**బలగం టీవీ , తంగళ్లపల్లి**

తంగళ్లపల్లి మండలం లోని చిన్నలింగాపూర్ , కస్బెకట్కూరు,మండేపల్లి గ్రామాలలో కళా ప్రదర్శన నిర్వహిస్తు, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాల లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, యువతకు 56 వేల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాని గుర్తుచేస్తు గృహజ్యోతి కింద పేదలకు 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకు సిలిండర్, ఆరోగ్య శ్రీ కార్డ్ 5లక్షల నుండి 10లక్షల రూపాయల వరకు పెంచడం జరిగిందని రైతులకు ఎకకాలంలో 2లక్షల రుణ మాఫీ చేసిన ముఖ్యమంత్రి,స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు.మహిళా శక్తి క్యాంటీన్ ల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈకార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు,జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం టీం లీడర్ ఎడమల శ్రీధర్ రెడ్డి, కళాకారులు పొత్తూరి రాజు, శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, వంతడుపుల గణేష్, పూడూరు సంజీవ్, అంతడుపుల ఝాన్సీ, అంతడుపుల లావణ్య,కిన్నెర శ్రీలత, అనుముల శిరీష, ఆయా గ్రామాల ప్రజలు పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా




**బలగం టీవీ , సిరిసిల్ల**

అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిరిసిల్ల కలెక్టరేట్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముషం రమేష్, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోడం రమణ లు మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ డ్రాలో రాని వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మొదటి ప్రాధాన్యతగా గుర్తించి, ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించుకోవడానికి ఐదు లక్షలు ఇవ్వాలని అన్నారు.

ఎన్నో ఏళ్ల నుండి నిరుపేదలు ఇల్లు లేక కిరాయికుంటూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని,తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత సొంత ఇల్లు వస్తుందని, ఆత్మగౌరవంతో బతకవచ్చుఅని ఆశతోటి ఎదురుచూసిన వారి ఆశలు అడి ఆశలు అయ్యాయని అన్నారు. గత ప్రభుత్వంలో అనేక సర్వేలు నిర్వహించి,ఎంపిక చేసి అందరికీ సరిపోయే అన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించకుండా డ్రా,ద్వారా ఎంపిక చేయడం వలన వీరికి అన్యాయం జరిగిందని అన్నారు. అప్పుడు అధికారులు సరియైన సర్వే నిర్వహించకపోవడంతో అనర్హులకు కూడా చాలామందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రావడం జరిగింది అని అన్నారు.నిజమైన అర్హులైన వాళ్ళందరికీ ప్రభుత్వం అండగా ఉండి కచ్చితంగా ఇందిరమ్మ ఇండ్లు అందించాల ని,గతంలో అనర్హులకు కేటాయించిన డబల్ బెడ్ రూమ్ లను కూడా దర్యాప్తు చేసి,తొలగించి అర్హులకు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శ వర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి , సీపీఎం సిరిసిల్ల పట్టణ కార్యదర్శి అన్నల్ దాస్ గణేష్,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ , బెజిగం సురేష్. మోర తిరుపతి నల్ల బాలు దాసరి రూప గట్ల సప్న బోనాల లక్ష్మి పాల్గొన్నారు



## ప్రజా పాలన విజయోత్సవాల సంబురాలు

**బలగం టీవీ , తంగళ్ళపల్లి**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా రుణమాఫీ అయిన రైతులతో కలిసి కాంగ్రెస్ నాయకులు సంబురాలు నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి , రాష్ట్ర మంత్రులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరళ్ల నరసింగం గౌడ్, పెద్దూరు తిరుపతి,బైరి నేని రాము,పొన్నాల పరశురాములు, లింగాల భూపతి, బలసాని శ్రీనివాస్ గౌడ్,మీరాల శ్రీనివాస్ యాదవ్, ఏగుర్ల ప్రశాంత్, గుగ్గిళ్ల భరత్, పయ్యావుల శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

